- ఈ ఏడాది ఇప్పటికే 1.3 లక్షల మంది టెకీలపై వేటు!
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ మద్రాస్ టాప్
- సెబీ చీఫ్‌పై హిండెన్‌బర్గ్ మరిన్ని ఆరోపణలు
- 2036 నాటికి స్త్రీ, పురుష నిష్పత్తి మెరుగుదల
- టీటీడీకి పంజాబ్ వ్యక్తి రూ. 21 కోట్ల విరాళం

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



మంగళవారం TUESDAY 13.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 69 ‖ వెల (Price) రూ.6.50


అష్టమి

మంగళవారం, సూర్యోదయం: 5-59, సూర్యాస్తమయం: 6-43. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి ఉదయం 9-32 వరకు, తదుపరి నవమి. నక్షత్రం: విశాఖ ఉదయం 10-45 వరకు, తదుపరి అనురాధ. వర్జ్యం: పగలు 2-59 నుంచి సాయంత్రం 4-41 వరకు. రాహుకాలం: పగలు 3-31 నుంచి సాయంత్రం 5-06 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-32 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-13 నుంచి రాత్రి 11-58 వరకు. అమృతకాలం: రాత్రి 1-10 నుంచి రాత్రి 2-52 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





# సర్కార్‌పై ఉద్యోగుల జంగ్ సైరన్

డీఏ ఎప్పుడు? పీఆర్సీ ఏదీ?

- తెలంగాణ ఉద్యమం తర్వాత తొలిసారి ఉద్యోగ జేఏసీ ఏర్పాటు
- చేతులు కలిపిన రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు
- 53 సంఘాల సంయుక్త ప్రకటన.. హామీల అమలుకు డిమాండ్

ఉమ్మడి పాలనలో ఆత్మగౌరవం దక్కక.. విధి నిర్వహణలో అవహేళనలు, ద్వితీయ శ్రేణి పౌరులుగా అవమానాలు ఎదుర్కొన్న ఉద్యోగులు తెలంగాణ మలిదశ పోరాటంలో ప్రధాన భూమిక పోషించారు. ఉద్యోగ సంఘాలన్నింటినీ ఏకం చేసి జేఏసీగా ఏర్పడి రాజకీయ పార్టీలతో సమానంగా ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారు. పెన్‌డౌన్‌లు, నల్లబ్యాడ్జీలతో నిరసనలను కొనసాగించడమే కాకుండా సకలజనుల సమ్మెలో కీలకపాత్ర వహించారు. పోరాట ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణలో అధికారం చేపట్టిన కేసీఆర్, చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఉద్యోగులకు 44శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి ఇతర డిమాండ్లను పరిష్కరించారు. పదేండ్లపాటు ఫ్రెండ్లీ గవర్నమెంట్‌తో స్వర్ణయుగాన్ని చూసిన ఉద్యోగులు, గత ఎన్నికల్లో తమకు హామీలిచ్చి మరిచిన కాంగ్రెస్ సర్కార్‌పై జంగ్ సైరన్ మోగించేందుకు సిద్ధమయ్యారు.

**ప్రధాన డిమాండ్లు..**

- సీపీఎస్ రద్దు చేసి పాతపెన్షన్ అమలు చేయాలి
- నాలుగు బకాయి డీఏలను విడుదల చేయాలి
- ఉద్యోగులందరికీ మొదటి తేదీనే జీతాలివ్వాలి
- ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలి
- ఆదాయ పన్ను పరిమితికోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి
- మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలి
- కారుణ్య నియామకాలు చేపట్టాలి
- రిటైర్డ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవద్దు
- అక్రమ కేసులు ఎత్తేయాలి. తనిఖీలు ఆపేయాలి
- కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి
- జీవో 342ను పునరుద్ధరించాలి
- వీఆర్‌ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తేవాలి
- పెన్షనర్ల కోసం డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి

హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ) : తమతో వెంటనే చర్చించి, సమస్యలు పరిష్కరించకుంటే రేవంత్ సర్కారుతో తాడోపేడో తేల్చుకుంటామని రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఉద్యమానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుచేయకపోవడంపై గుర్రుగా ఉన్న ఉద్యోగ సంఘాలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి జేఏసీగా ఆవిర్భవించాయి. సోమవారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో ఎంప్లాయీస్ జేఏసీ ఆవిర్భావ సమావేశం జరిగింది. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, టీచర్, ఔట్‌సోర్సింగ్, నాలుగో తరగతి ఉద్యోగ సంఘాలు, పెన్షనర్లకు సంబంధించిన 53 సంఘాలు సమావేశానికి హాజరై › 6వ పేజీలో



జటావత్ కృష్ణ (ఫైల్)



కడుదల సంపత్(ఫైల్)

## ఇద్దరు రైతుల ఆత్మహత్య

నల్లగొండ, హనుమకొండ జిల్లాల్లో విషాదం

అప్పులు తీర్చలేక ఒకరు

వడ్డీలు కట్టలేక మరొకరు బలవన్మరణం › 6

## ఇసుక లారీకి 6 వేల లంచం!

లోడింగ్ పేరుతో మరో వెయ్యి

పనిచేయని ఆన్‌లైన్ వ్యవస్థ

బాట్ సాఫ్ట్‌వేర్‌తో అక్రమంగా బుకింగ్ › 12

## రేషన్ బియ్యం సరఫరాకు 'రైస్ ఏటీఎం'లు!

ఒడిశాలో పైలట్ ప్రాజెక్టు › 11

త్వరలో రాష్ట్రంలోనూ ఏటీఎంలు

సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం

ఢిల్లీలో డీలర్లకు రహస్య శిక్షణ

## ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ ఏఈ

జనగామ జిల్లా గుడికుంట తండాలో ప్రత్యేకాధికారిగా విధులు

జీపీ బిల్లుల కోసం లంచం అడిగిన గోపాల్

రూ.6 వేలు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ › 3


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 60 | 80 | 148 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 102 | 168 |

Conditions Apply

Issued in the interest of consumers




రాజన్న సిరిసిల్ల జిల్లా బొప్పాపూర్‌లో గురుకుల విద్యార్థి అనిరుధ్ తల్లిదండ్రులను పరామర్శిస్తున్న కేటీఆర్

### గురుకులానికి పట్టని దళిత విద్యార్థిని

పాఠశాల మూడో అంతస్తు నుంచి పడిన బాలిక.. నడుముకు గాయం

తమకు సంబంధం లేదని బాలిక తల్లితో లేఖ రాయించుకున్నట్టు ప్రచారం › 2

ములుగు గురుకులంలో 9న ఘటన

### 8వ తరగతి విద్యార్థినిపై లైంగిక వేధింపులు

పాలకుర్తి గురుకులంలో ఘటన › 2

పాఠశాల వంటమనిషి అసభ్య ప్రవర్తన

ప్రశ్నిస్తే ప్రిన్సిపాల్ నిర్లక్ష్య సమాధానం

# గురుకులాల్లో మృత్యుఘోష

8 నెలల్లో గురుకులాల్లో 36మంది చనిపోయారు.. కుటుంబానికో ఉద్యోగమిచ్చి ఆదుకోవాలి: కేటీఆర్

**ఈ సర్కారుతో తల్లిదండ్రులకు గర్భశోకం**

- విద్యార్థుల సంరక్షణ బాధ్యత ప్రభుత్వం చూసుకోవాలి
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో కమిటీ వేస్తాం
- గురుకులాల పనితీరుపై సూచనలిస్తాం : కేటీఆర్
- పెద్దాపూర్ గురుకులంలో పాముకాటుతో చనిపోయిన అనిరుధ్ కుటుంబసభ్యులకు పరామర్శ.. ఆర్థికసాయం

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): 'పిల్లల తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చొద్దు. గురుకులాల్లో చదువుతున్న ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు తల్లి, తండ్రి అన్నీతానై చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. పాముకాటుతో చనిపోయిన అనిరుధ్‌లాంటి పరిస్థితి ఏ తల్లిదండ్రులకూ రాకూడదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎనిమిదినెలల్లో రాష్ట్రంలోని గురుకులాల్లో 36 మంది విద్యార్థులు చనిపోయారని, వారి కుటుంబాల్లో ఒక్కొక్కరికి ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలని, ఈ విషయంలో ప్రభుత్వం రాజకీయ భేషజాలకు పోవద్దని › 2వ పేజీలో

# 50 వేల కోట్ల అప్పు

కేవలం 8 నెలల్లో రేవంత్ తెచ్చింది..

60 ఏండ్ల ఉమ్మడి రాష్ట్రంలో అన్ని ప్రభుత్వాలు కలిపి చేసిన అప్పు **72,658 కోట్లు**

సీఎం రేవంత్ ఒక్కడే 8 నెలల్లో చేసిన అప్పు **50,118 కోట్లు**

తెలంగాణ కూడా శ్రీలంకలాగే తయారయ్యింది. ఇలా అప్పులు చేసుకొంటూ పోతే, ఎలా?

-సీఎం కాకముందు మే 19, 2022న హైదరాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రేవంత్



నిమిషానికి అప్పు : రూ. 14.5 లక్షలు

గంటకు : రూ. 8.7 కోట్లు

రోజుకు : రూ. 210 కోట్లు

నెలకు : రూ. 6,264 కోట్లు

ఇదే ధోరణి కొనసాగితే ఐదేండ్లు ముగిసే నాటికి కాంగ్రెస్ సర్కారు చేసే అప్పు **3.75 లక్షల కోట్లు**

### ఒక్క ప్రాజెక్టు లేదు.. ప్రజా సంక్షేమమూ లేదు

- రేవంత్ హయాంలో అప్పుల కుప్పగా తెలంగాణ
- తెచ్చిన అప్పు ఎటు పోతుందో తెలియని సందిగ్ధం
- బీఆర్ఎస్‌పాలనలో తెచ్చిన ప్రతిపైసా వినియోగం
- మౌలిక వసతుల కల్పనకు, సంక్షేమానికి పెద్దపీట
- పదేండ్లలో గణనీయంగా పెరిగిన రాష్ట్ర సంపద
- తలసరి, జీఎస్డీపీ, రాబడి అన్నింటా రాష్ట్రం టాప్

హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ)/(స్పెషల్ టాస్క్ బ్యూరో): 'తెలంగాణ సంసారం అప్పుల పాలైంది. ఈ అప్పుల సంసారాన్ని ఒక్కొక్కటిగా సరిదిద్దుకొంటూ వస్తున్నా'.. గత నెలలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలివి. అయితే, ముఖ్యమంత్రి తాను చెప్పినట్టు అప్పుల నుంచి తెలంగాణను తెరిపిన పడేయడం › 5వ పేజీలో

### అధికారం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు

రైతుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు: జేపీ



- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సమతూకం
- సంక్షేమం, అభివృద్ధి నడుమ సమతుల్యత › 5
- రాష్ట్రంలో మౌలిక సౌకర్యాలు మెరుగుపడ్డాయి
- పెట్టుబడులూ భారీగా వచ్చాయి: జయప్రకాశ్

# కట్టింది మేము.. కటింగ్ మీదా?




తెలంగాణ భవన్‌లో రుణ మాఫీ హెల్ప్‌లైన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న హరీశ్. చిత్రంలో సత్యవతి రాథోడ్, క్రాంతి కిరణ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మన్నె గోవర్ధన్‌రెడ్డి తదితరులు

సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ పదేండ్ల కృషికి నిదర్శనం. ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్లు అందించాలని ఎంతో చిత్తశుద్ధితో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును కడితే తామే కట్టినట్టు కాంగ్రెస్ వాళ్లు కటింగ్‌లు ఇస్తున్నరు. ప్రాజెక్టు ప్రారంభ సన్నాహక సమావేశాల్లో కాంగ్రెస్ మంత్రులు పోటీ పడి మరీ నెత్తి మీద నీళ్లు చల్లుకుంటున్నరు. - హరీశ్‌రావు

క్రెడిట్ కొట్టేసేందుకు కాంగ్రెస్ ఆపసోపాలు

సీతారామ పంప్‌హౌస్‌ల్లో పది పైసల పనైనా చేశారా?

ఏడు నెలల పాలనలోనే భూసేకరణ చేసి కట్టిండ్రా?

ఇందిరాసాగర్‌ను రీడిజైన్ చేసి సీతారామ నిర్మించినం

67 టీఎంసీలతో ఖమ్మం జిల్లాలో రెండు పంటలకు నీళ్లు

75 కోట్లతో 1.50 లక్షల ఎకరాలకు నీళ్లిస్తున్నామంటున్న డిప్యూటీ సీఎం భట్టికి నోబెల్ ఇవ్వచ్చు : హరీశ్ ఎద్దేవా

హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ) : ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ కృషి ఫలితమేనని మాజీ మంత్రి టీ హరీశ్‌రావు స్పష్టంచేశారు. సీతారామ క్రెడిట్‌ను కొట్టేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆపసోపాలు పడుతున్నదని, కాంగ్రెస్ మంత్రులకు రిబ్బన్ కటింగ్ చేసే అవకాశంవస్తే, ప్రాజెక్టునే కట్టినట్టు కటింగ్ ఇస్తున్నారని ఎద్దేవాచేశారు. 'కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 90శాతం పూర్తిచేసింది.. దాన్ని కేవలం ప్రారంభించేది మాత్రమే మీరు' అంటూ దుయ్యబట్టారు. సీతారామ ద్వారా ఖమ్మం జిల్లాలో రెండు పంటలకు › 3వ పేజీలో



### రాష్ట్రంలో హ్యుందాయ్ కార్ల మెగా టెస్ట్ సెంటర్

- వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు › 11
- తెలంగాణపై దక్షిణ కొరియా కంపెనీల ఆసక్తి
- కొరియన్ కంపెనీలతో సీఎం రేవంత్ బృందం భేటీ
- అమెరికా నుంచి దక్షిణ కొరియా చేరుకున్న సీఎం
- త్వరలో తెలంగాణ రానున్న ఎల్ఎస్ కంపెనీ బృందం

- రాహుల్‌కు ఒక సూటి ప్రశ్న

### 'మేఘా'పై ఎందుకు మెతక వైఖరి!

- 10 రోజులైనా 'సుంకిశాల'పై చర్యలేవి?
- తెలంగాణలో మీ సర్కారు తీరు ఓకేనా?
- కాంగ్రెస్ అగ్రనేతకు కేటీఆర్ సూటి ప్రశ్న › 11

# అసైన్డ్ భూముల్లో వెంచర్

- బహిరంగంగానే వంద ఫీట్ల రహదారుల నిర్మాణం
- అసైన్డ్‌దారుల నుంచి 99 ఏండ్లకు లీజు ఒప్పందం
- కొందరు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు
- నోటీసులిచ్చి చేతులు దులుపుకున్న రెవెన్యూ శాఖ
- తెర వెనుక ప్రభుత్వ పెద్దలున్నారని ప్రచారం
- పీవోటీ కింద కొనుగోలు చేసేందుకూ భారీ స్కెచ్

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): సర్కారు భూమిలో ఓ నిరుపేద గుడిసె వేసుకుంటే అధికార యంత్రాంగం రాత్రికి రాత్రి బుల్డోజర్లతో వాటన్నింటినీ నేలమట్టం చేస్తుంది. నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వమంటే.. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే నోటీసులు ఏంది? అంటూ కనీసం గుడిసెలోని సామాను తీసుకునే సమయం కూడా ఇవ్వరు. కానీ రంగారెడ్డి జిల్లాలో రెండు మండలాల సరిహద్దున వంద ఎకరాలకు › 6వ పేజీలో




నాగన్‌పల్లిలోని సర్వే నంబర్ 189లో గల ప్రభుత్వ భూమిలో నుంచి అక్రమంగా వెంచర్‌లోకి వేసిన రోడ్డు

### గని కార్మికుల పీఎఫ్.. కాంట్రాక్టర్ జేబుల్లోకి?

**సింగరేణిలో కుంభకోణం**

- శ్రీరాంపూర్ ఓసీపీలో కార్మికుల పీఎఫ్ ఎగవేత
- ప్రసాద్ సుశీ హైటెక్ ప్రాజెక్ట్స్ మాయాజాలం
- 15 కోట్ల మేర కాంట్రాక్ట్ కార్మికుల పీఎఫ్ మాయం
- కొత్తగూడెం జీవీఆర్ ఓసీపీలోనూ ఇదే తంతు
- పరోక్షంగా సహకరిస్తున్న సింగరేణి అధికారులు
- 17 ఓసీపీల్లో వందల కోట్ల అక్రమాలు? › 2

### సుంకిశాల చక్రం తిప్పిందెవరు?

- మునకను 'నమస్తే తెలంగాణ' బయటపెట్టిన రోజే ఇంజినీర్లతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి
- తెల్లారే సందర్శనకు వెళ్తానని చివరి నిమిషంలో రద్దు
- చిన్న ఘటన అంటూ స్వరం మార్చిన మంత్రులు
- ఏజెన్సీదే తప్పిదమన్న జలమండలి.. చర్యలు శూన్యం
- జరిగి పది రోజులైనా ఏ ఒక్కరూ సమీక్షించని వైనం
- చిన్న ప్రకటనకే పరిమితమైన ఇన్‌చార్జి మంత్రి పొన్నం
- ఎట్టకేలకు ఇంజినీర్ల వివరణ కోరిన జలమండలి ఎండీ

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): సుంకిశాల ఘటన.. ప్రభుత్వ, అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని కండ్లకు కట్టినట్టు చూపింది. ఇంత పెద్ద సంఘటన జరిగినా ప్రభుత్వం కాదు కదా.. జలమండలి, పురపాలకశాఖ ఉన్నతాధికారులకూ పూర్తిస్థాయి వివరాలు తెలియకపోవటం గమనార్హం. ఘటన వెలుగులోకి వచ్చినపుడు ప్రభుత్వంలోని కొందరు పెద్దల హడావుడి.. ఆపై క్రమంగా వ్యవహారాన్ని కప్పిపుచ్చుతూ చోటు చేసుకున్న పరిణామాలు.. అనేక అనుమానాలకు తావిస్తున్నట్టు అధికార యంత్రాంగంలో తీవ్ర › 11వ పేజీలో